ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి ఖమ్మం జిల్లా
సోమవారం 7 సెప్టెంబర్ 2026 | పేజీలు : 10



## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కారేపల్లి,సెప్టెంబర్6(విజన్ ఆంధ్ర)** సింగరేణి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పెద్దనాన్న, గేట్ కారేపల్లి గ్రామస్తులైన దుగ్గినేని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన వెంకటేశ్వర్లు దశదినకర్మకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ హాజరై, వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, మండల సర్పంచులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హామీ అమలు చేయాలని డిమాండ్
### ఆటో కార్మికుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



2 లో..

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 06 ( విజన్ ఆంధ్ర )** ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గంలో ఆటో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తార్ మియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు బి అర్ టీ యు జిల్లా నాయకులు పాషా మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ◆ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


2 లో..

**పెనుబల్లి, సెప్టెంబర్ 6, (విజన్ ఆంధ్రా) :** పెనుబల్లి మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యుల కోసం సెర్ఫ్, ఎస్బిఐ -ఆర్ ఇ ఎస్ ఐ, ఖమ్మం మరియు ఉషా కిరణాలు మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కేంద్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారు మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని

## ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు


2 లో..

**బూర్గంపాడు మండలం సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జర్నలిస్టు మిత్రులందరికీ అందరూ కలిసి సారపాక వాసవి ఫంక్షన్ నందు జర్నలిస్ట్ డే ఘనంగా జరుపుకున్నారు. పంపన రమేష్ డివిజన్ ఎలక్ట్రిక్ మీడియా అధ్యక్షులు డొంకన జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఈ రెండు క్లబ్బుల సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో విచ్చేసిన ముఖ్య అతిథులు పోతిరెడ్డి వెంకటేష్ రెడ్డి పాకాల దుర్గాప్రసాద్ సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్ ఉపసర్పంచ్ కన్నదారి రమేష్ సైదులు ఇంగువ రమేష్ తదితరులు విచ్చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలంలో ఉన్నటువంటి జర్నలిస్ట్ మరియు వారి కుటుంబ సభ్యులు అందరు కలిసి ఆహ్లాదకర వాతావరణంలో జర్నలిస్ట్ డే జరుపుకోవడం జరిగింది. ప్రజా సమస్యలపై ప్రతినిత్యం కళం యోధుడిగా ఉంటూ ప్రజా

## పత్రికలు ఘోషిస్తున్నాయి అయినా
# కదలని అధికార యంత్రాంగం

- బోనకల్ ఆర్ఓబీపై ప్రమాదం ముంచుకొస్తున్నా పట్టించుకోరా
- బోనకల్ ఆర్ఓబీపై గుంతలు, బయటపడ్డ ఇనుప రాడ్లు
- వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రమాదకర రహదారి
- మరమ్మతుల పేరుతో మమ.. ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం ఎందుకు
- పట్టుమని పది రోజులు గడవకముందే మళ్లీ అదే దుస్థితి
- రావినూతల మాజీ సర్పంచ్ ఎస్కే వజీర్ విజ్ఞప్తి

**బోనకల్ సెప్టెంబర్ 6 విజన్ ఆంధ్ర.** రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రహదారి దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడటంతో పాటు ఇనుప రాడ్లు బయటకు రావడంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొనగా ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ముప్పు ఏర్పడింది. మండల కేంద్రంలోని జగ్గయ్యపేట-- వైరా ప్రధాన రహదారిపై ఉన్న ఈ ఆర్ఓబీ మీదుగా ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మార్గం దుస్థితికి చేరినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో పలుమార్లు మరమ్మతులు చేపట్టినా కొద్ది రోజుల్లోనే తిరిగి దెబ్బతింటుండటంతో పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



ప్రజాధనంతో చేపట్టే పనులు నిలకడగా ఉండకపోవడంపై ఆర్అండ్బీ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో చేపట్టిన పనులు వాటికి వెచ్చించిన నిధులు నాణ్యతా ప్రమాణాలపై




2 లో..

# పత్రికలు ఘోషిస్తున్నాయి అయినా కదలని అధికార యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి..)

సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక గుంతలు ఇనుప రాడ్లు కనిపించకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోంది. ఎల్ఈడీ లేదా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు రక్షణ ఏర్పాట్లు కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో విలేకరి మంద సత్యానందం మృతి చెందిన ఘటనను గుర్తుచేస్తూ మరో ప్రాణం బలయ్యే వరకు అధికారులు వేచి చూడవద్దని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పత్రికలు సమస్యను వరుసగా వెలుగులోకి తెస్తున్నా అధికార యంత్రాంగంలో స్పందన లేకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఆర్అండ్బీ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి పరిస్థితిని అంచనా వేయాలని కోరుతున్నారు. గుంతలు పూడ్చి ఇనుప రాడ్లు తొలగించడం వంటి తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా రహదారిని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఎవరి పరిధిలో ఏ పని ఉందో నిర్ణయించి వేగంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
రావినూతల మాజీ సర్పంచ్ ఎస్కే వజీర్ మాట్లాడుతూ ఆర్ఓబిపై తరచూ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నందున అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. రాత్రివేళ వెలుతురు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే లైట్లు ఏర్పాటు చేసి శాశ్వత మరమ్మతులతో పాటు భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. పనుల నాణ్యతపై బాధ్యతను నిర్ధారించి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రమాదం జరిగే పరిస్థితి రాకముందే ఆర్ఓబీకి శాశ్వత పరిష్కారం చూపి సురక్షిత రాకపోకలకు మార్గం కల్పించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు...

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆశయమని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి పలు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎ పి ఓ , ఇన్‌చార్జ్ ఎం పి డి ఓ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బల్లి మనీషా, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి?

- హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు
- ముందు తాండూరుకు నీరు ఇచ్చి.. తర్వాత కొడంగల్‌కు తరలించండి
- తాండూరుకు రావాల్సిన నిధులను కొడంగల్‌కు మళ్లిస్తున్నారు
--తాండూరు ఆస్పత్రిని కొడంగల్‌కు ధారాదత్తం చేశారు.
- ఆర్టీవో కార్యాలయాన్ని కొడంగల్‌కు మార్చారు
- ఎమ్మెల్యే స్థానికుడు కాకపోవడంతో తాండూరును పట్టించుకోవడం లేదు..
- రోడ్ల దుస్థితి వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలన పై
- తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి? హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం యాలాల మండలం లక్ష్మి నారాయణపూర్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ..తాండూరు పట్టణం, నియోజకవర్గం లోని పల్లెల్లో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి గారు అన్నారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని ఆయన విమర్శించారు. తాండూరుకు రావాల్సిన నిధులను కొడంగల్‌కు మళ్లిస్తున్నారని, తాండూరుకు దక్కాల్సిన అభివృద్ధి, ప్రభుత్వ సౌకర్యాలను కూడా కొడంగల్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. ముందుగా తాండూరుకు నీరు అందించిన తర్వాతే కొడంగల్‌కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. తాండూరు ఆస్పత్రిని కొడంగల్‌కు ధారాదత్తం చేశారని, ఆర్టీవో కార్యాలయాన్ని కూడా కొడంగల్‌కు మార్చారని అన్నారు. పల్లెల్లో పారిశుధ్యం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం చెత్తను తొలగించే పరిస్థితి కూడా లేకుండా పోయిందని విమర్శించారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు వంటి మౌలిక వసతులు సైతం సరిగా లేవని అన్నారు. తాండూరు పట్టణంలో కూడా రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, రోడ్ల దుస్థితి కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైలట్ రోహిత్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్థానికుడు కాకపోవడంతోనే తాండూరు అభివృద్ధి, ప్రజల సమస్యలపై సరైన శ్రద్ధ చూపడం లేదని ఆయన విమర్శించారు. తాండూరుకు రావాల్సిన నిధులు, సౌకర్యాలు ఇతర ప్రాంతాలకు తరలించకుండా ప్రభుత్వం తాండూరు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో పల్లెలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామని పైలట్ రోహిత్ రెడ్డి గారు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ హామీ అమలు చేయాలని డిమాండ్

(మొదటి పేజీ తరువాయి..)



మురళి ప్రసాద్ మాజీ కార్పొరేటర్ మక్బుల్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసిందని వారు ఆరోపించారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రతి ఆటో కార్మికుడికి మూడు సంవత్సరాలకు కలిపి రూ. 36,000 బకాయి పడిందని ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో కార్మికుల ఆదాయం గణనీయంగా తగ్గిపోయి అనేక ఆటో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు అన్నారు. ఆటోలకు తీసుకున్న ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక మరోవైపు పిల్లల స్కూల్ ఫీజులు కూడా చెల్లించలేక ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో 215 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు పేర్కొన్నారు. ఆటో కార్మికుల కుటుంబాల్లో విషాదం నెలకొన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలకు ప్రభుత్వం బాధ్యత వహించి ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో కార్మికుల బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించి, వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ ఆటో కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకున్నారని వక్తలు గుర్తు చేశారు. ముఖ్యంగా ఆటో కార్మికులపై ఉన్న రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేసిన ఘనత కెసిఆర్ మరియు పువ్వాడ అజయ్ కుమార్ దేనని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు గత ప్రభుత్వాల కంటే మెరుగైన సంక్షేమం సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా ఈరోజు ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తూ రవాణా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని దుయ్యబట్టారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు మాటూరు లక్ష్మీనారాయణ ఆటో యూనియన్ రఘునాథ్ పాలెం మండల అధ్యక్షుడు మొహమ్మద్ ఠాగూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మెంతుల శ్రీశైలం మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు బోజట్ల రామ్మోహన్ మాజీ నగర ప్రచార కార్యదర్శి షకీన మాజీ నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్, జిల్లా శ్రీను ఉల్లోజు శ్రీనివాసు షేక్ ఉస్మాన్ ఆరంపల వీరభద్రం, కందాల వీరేందర్ షేక్ సద్దాం దండగల రాంబాబు మాధవి ఎకె పాషా నవీన్ బి సైదా బి రాజా కస్తాల ఉపేందర్ పోతనబోయిన నవీన్,వీరన్న సురేష్ పీ ఉపేందర్ ప్రసాద్ గుగులోత్ నవీన్ కోటి రవి జానీ,వెంకటి రవి రమేష్ వీరభద్రం నాగరాజు ప్రవీణ్ శివాయి గూడెం బి సైద బి రాజా జి నవీన్ తదితరులు ఆటో యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

సమస్యల్ని ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ నిత్యం అక్షర అన్వేషిగా అనునిత్యం అనేక సవాళ్లు ఎదుర్కొంటూ వార్తసేకరించి ప్రజల ముందు ఉంచుతూ ప్రజల్లో మమేకమై ప్రజా జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ ముందడుగు వేసే వాడి జర్నలిస్టు ప్రజా సమస్యలపై నిరంతరం కలం యోధునిగా పనిచేస్తానని క్లబ్ సభ్యులకు సాహ సహకారాలు అందిస్తూ క్లబ్ సభ్యులతో కలిసి వార్త సేకరణలో ముందు ఉంటాను అని అలాగే ప్రతినిత్యం ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో వార్త సేకరణలో ముందుండి, జర్నలిస్టు విలువలను కాపాడుతూ ప్రజల ప్రజలకు అనుకూలంగా ఉంటూ నిత్యం వారి సమస్యలపై పోరాతం ఉంటాము. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గుర్రం రవి కోటిరెడ్డి సుబ్బారెడ్డి ముజఫర్ రమేష్ కామేష్ రాజా సుధాకర్ హరికృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మధిరలో పడకేసిన పారిశుధ్యం

- అభివృద్ధి మాటున భట్టి విక్రమార్క కుటుంబం కమిషన్ల రాజ్యం!
- ప్రజల ఆరోగ్యం గాలికొదిలి కమిషన్లపై దృష్టి
- పట్టించుకోని పాలకవర్గం ఉత్సవ విగ్రహాలుగా మారిన ప్రజాప్రతినిధులు
- మధిరలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత.. విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- మున్సిపాలిటీలకు నెలనెలా నిధులిచ్చిన కెటిఆర్ ఇప్పుడు నిధుల కొరత ఎందుకు? లింగాల కమల్ రాజు




**మధిర, సెప్టెంబర్ 06:** మధిర పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని, ఎక్కడ చూసినా చెత్తాచెదారం, అపరిశుభ్రత కనిపిస్తోందని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి మధిర పట్టణంలోని వివిధ వార్డులు, మెయిన్ రోడ్డులో పారిశుధ్య పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పాలకవర్గం చేతులు కట్టేసిన పరిస్థితి**

మధిర మున్సిపాలిటీలో పాలకవర్గం ఉన్నప్పటికీ ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని కమల్ రాజు ఆరోపించారు. అభివృద్ధి కమిటీ పేరుతో పాలకవర్గం చేతులు కట్టేశారని, ప్రజల సమస్యలపై నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లేకుండా చేసి వారిని కేవలం ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారని విమర్శించారు.

పట్టణంలో పారిశుధ్యం ఇంత అధ్వానంగా ఉన్నప్పటికీ పాలకవర్గం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

ఖు= పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నెలనెలా నిధులు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెటిఆర్ పురపాలక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మున్సిపాలిటీలకు పారిశుధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధి కోసం నెలనెలా నిధులు అందించేవారని కమల్ రాజు తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన నిధులను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. దీంతో అప్పట్లో పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా జరిగేదని, ప్రస్తుతం మాత్రం మున్సిపాలిటీలకు సరైన నిధులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

**"ప్రజల ఆరోగ్యం కంటే కమిషన్లపైనే దృష్టి?"**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన పారిశుధ్యం, డ్రైనేజీలు, చెత్త తొలగింపు వంటి మౌలిక సమస్యలను పట్టించుకోవడం లేదని కమల్ రాజు ఆరోపించారు. "ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం కంటే కమిషన్లు వచ్చే పెద్ద పెద్ద పనులపైనే దృష్టి ఉందా?" అని ప్రశ్నించారు. "మున్సిపాలిటీలకు అవసరమైన నిధులు ఇవ్వకుండా.. పెద్ద పెద్ద పనులు చేపట్టి వాటినే అభివృద్ధి అని చెప్పుకోవడం ఎందుకు?" అని నిలదీశారు. పెద్ద పనుల వెనుక కమిషన్ల వ్యవహారాలపై దృష్టి పెట్టడం తప్పు.. ప్రజలకు నిత్యం అవసరమైన పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు.

**"భట్టి విక్రమార్క కుటుంబం కమిషన్ల కోసమే అభివృద్ధి చేస్తుందా?"**

భట్టి విక్రమార్క కుటుంబానికి సంబంధించిన ప్రయోజనాలు, కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు ప్రజల్లో ఉన్నాయని కమల్ రాజు అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పారిశుధ్యం, డ్రైనేజీలు, మౌలిక వసతులపై దృష్టి పెట్టకుండా.. పెద్ద కాంట్రాక్టులు, భారీ పనులపైనే ఆసక్తి చూపడం ఏమిటని ప్రశ్నించారు.

"ప్రజల ఆరోగ్యం ముఖ్యం కాదు.. కమిషన్లు వచ్చే పనులే ముఖ్యమా?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

**సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి**

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే పరిస్థితి ఏర్పడిందని కమల్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీల సమస్యలు, అపరిశుభ్ర వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్ ప్రజా పోరాటానికి సిద్ధం**

మధిర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే మున్సిపాలిటీకి అవసరమైన నిధులు విడుదల చేసి పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కమల్ రాజు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటం చేపడతామని లింగాల కమల్ రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి, ముత్తవరపు ప్యారి, పరిశ శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి, ఆళ్ల నాగబాబు, వేల్పుల శివ, లంకెమల్ల నాగేశ్వరావు, చారుగుండ్ల నరసింహమూర్తి, షేక్ ఖాదర్, షేక్ జాన్ సైదా, దిల్, శ్రీను, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడిన వారికి పోలీసుల కౌన్సిలింగ్

**వేంసూర్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** వేంసూరు మండల కేంద్రంలో ఇటీవల పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన పలువురు వ్యక్తులకు వేంసూరు ఎస్సై ప్రదీప్ ఈరోజు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రదీప్ పేకాట, ఇతర జూద క్రీడల వల్ల కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయో, సమాజంలో ఎలాంటి చెడు ప్రభావం పడుతుందో వారికి వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి, మంచి జీవనం సాగించాలని వారికి హితవు పలికారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్ఐ ప్రదీప్ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.




## అన్నప్రాసన వేడుకకు హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**తల్లాడ. సెప్టెంబర్, 6 విజన్ ఆంధ్ర :** తల్లాడ మండలం అంజనాపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని ప్రభాకర్ రావు గారి మనవడు అన్న ప్రసన వేడుక ఆదివారం అంజనాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని దీవించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి జిల్లా కమిటీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల ముఖ్య నాయకులు, సర్పంచులు,ఉప సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మినేనిపాలెంలో ఉచిత మంచినీటికేంద్రంపర్పాటు

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వీరభద్రం అప్పారావు సేవా బాట
- ఉచిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు





**చింతకాని సెప్టెంబర్ 6 విజన్ ఆంధ్ర.** ప్రజల దాహార్తిని తీర్చేందుకు శుద్ధి చేసిన తాగునీటిని ఉచితంగా అందించాలనే సంకల్పంతో చెరుకూరి వీరభద్రం అప్పారావు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తిమ్మినేనిపాలెం గ్రామంలో ఉచిత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంచినీటి కేంద్రాన్ని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ కొమ్మ ప్రభు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం ఉపయోగపడేలా ఉచిత మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాన్ని చేపట్టిన వీరభద్రం అప్పారావు కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడటంతో పాటు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ మంచినీటి కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో వేసవితో పాటు ఇతర కాలాల్లోనూ ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అనంతరం మంచినీటి కేంద్రాన్ని పరిశీలించి నీటి శుద్ధి విధానం కేంద్రం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు నిరంతరం శుద్ధమైన తాగునీరు అందేలా కేంద్రాన్ని పరిశుభ్రంగా నిర్వహిస్తూ సక్రమంగా వినియోగంలో ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు దమ్మాలపాటి జగన్ కూచిపూడి బుచ్చిబాబు చెరుకూరి నాగేశ్వరరావు షేక్ మధార్ ఆళ్ళ శ్రీనివాస్ బద్రీకాశి షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకప్పుడు స్వచ్ఛమైన ఆహారం.. నేడు విషతుల్యమైన ఆహారం

## - కష్టార్జితమంతా ఆరోగ్యాన్ని కొనుక్కోవడానికేనా?
## - గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య

**కల్లూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) :** ఒకప్పుడు ప్రకృతి ఆధారిత పద్ధతుల్లో పండించిన పంటలు, ఇంటి వంటకాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లతో ప్రజల జీవనం ఆరోగ్యంగా ఉండేదని.. ప్రస్తుతం ఆధునిక జీవనశైలి, రసాయనాల వినియోగం, ప్రాసెస్ట్ ఫుడ్, శారీరక శ్రమ తగ్గిపోవడంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని గుడ్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట పుల్లయ్య అన్నారు.ప్రస్తుత పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ.. మన పూర్వీకులు ఏం తిన్నారు? మనం ఏం తింటున్నాం? అనే విషయాన్ని ఒక్కసారి ఆలోచిస్తే మార్పింటో అర్థమవుతుందన్నారు. వ్యవసాయం వ్యాపారంగా మారడంతో అధిక దిగుబడుల కోసం రసాయనాల వినియోగం పెరిగిందన్నారు. మరోవైపు ప్యాకేజ్డ్, ప్రాసెస్ట్ ఫుడ్, అధిక చక్కెర, ఉప్పు, కొవ్వు కలిగిన ఆహారంతో పాటు శారీరక శ్రమ తగ్గడం, నిద్రలేమి, ఒత్తిడి అనారోగ్యానికి కారణమవుతున్నాయని పేర్కొన్నారు.

**వ్యాధి వచ్చిన తర్వాత పరుగులు ఎందుకు?**

ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత ఆసుపత్రుల చుట్టూ తిరగడం కంటే.. ముందుగానే జీవనశైలిని మార్చుకోవడం ముఖ్యమన్నారు. స్థానికంగా లభించే తాజా ఆహారం, ఇంటి వంట, నిత్య వ్యాయామం, తగినంత నిద్ర, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు."మనం నేలను కాపాడితే.. నేల మనల్ని కాపాడుతుంది. స్వచ్ఛమైన ఆహారం ఆరోగ్యానికి రక్షణ. ఆరోగ్యాన్ని ఆసుపత్రిలో మాత్రమే కాదు.. మన వంటగదిలో, మన రోజువారీ అలవాట్లలో కాపాడుకోవాలని అన్నారు.ఆధునిక జీవనశైలిని పూర్తిగా వదిలేయడం సాధ్యం కాకపోయినా.. అందులో



ఆరోగ్యకరమైన అలవాట్లను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డబ్బు పోతే తిరిగి సంపాదించుకోవచ్చు.. కానీ కోల్పోయిన ఆరోగ్యాన్ని పూర్తిగా తిరిగి పొందడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. అందుకే వ్యాధితో పోరాడే ముందు.. మన జీవనశైలితో పోరాడాలని అన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# లయన్ నీలి ప్రకాష్‌కు మణిరత్న అవార్డు



**చర్ల, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త లయన్ నీలి ప్రకాష్ ప్రతిష్టాత్మకమైన మణిరత్న అవార్డుకు ఎంపికయ్యారు, కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట ఏర్పాటు చేసిన ఈ అవార్డును నేతన్న టీవీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఎస్వీఎస్ క్యాంపస్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయన అందుకోనున్నారు. నీలి ప్రకాష్ గత రెండు దశాబ్దాలుగా చర్ల ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు, 2004లో పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్‌గా తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు, సింగసముద్రం గ్రామాన్ని దత్తత తీసుకుని రోడ్లు విద్య విద్యుత్ వసతులు కల్పించారు. ఛత్తీస్‌గఢ్ నుండి చర్ల వారపు సంతకు వచ్చే ఆదివాసీల ఆకలి తీర్చేందుకు నిరంతరంగా 176 వారాల పాటు అన్నదానం నిర్వహించారు, దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి చెప్పులు దుస్తులు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పలకలు పుస్తకాలు నోట్‌బుక్స్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. మహిళల ఉపాధి కోసం కుట్టుమిషన్లు అందజేత నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించారు, 2026 నాటికి సుమారు 95 లక్షల రూపాయల వ్యయంతో 1035 సేవా కార్యక్రమాలను నిర్వహించి లక్షన్నర మంది లబ్ధిదారులకు అండగా నిలిచారు. ఇప్పటివరకు ఆయన చేసిన సేవలను గుర్తించి పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి, 2018లో లయన్స్ క్లబ్ గవర్నర్ చేతుల మీదుగా సేవా దర్పన్ అవార్డు అందుకున్నారు,అంతర్జాతీయ లయన్స్ జర్నల్‌లో చర్ల సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం ప్రచురితమైంది, 2019లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రశంసలు అందుకున్నారు, 2022లో బహుజన సాహిత్య అకాడమీ ఢిల్లీ వారిచే జాతీయ స్థాయి సేవా రత్న అవార్డు పొందారు, 2024లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సహాయ సేవక్ అవార్డు అందుకున్నారు, అదేవిధంగా 2024లో గుడ్ సమార్టిన్ థియోలాజికల్ సెమినరీ ఇన్క్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ స్వీకరించగా 2024లో మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఇన్క్ సంస్థ వారిచే జాతీయ ఉత్తమ సేవా నంది అవార్డును అందుకున్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవనందిస్తున్న లయన్ నీలి ప్రకాష్ మణిరత్న అవార్డుకు ఎంపిక కావడం పట్ల చర్ల ప్రాంత ప్రజలు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# కొండగావ్‌లో భద్రతా దళాల భారీ విజయం

## - నక్సలైట్ల ఆయుధ డంప్ ధ్వంసం

**చర్ల సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):** చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని కొండగావ్ జిల్లాలో భద్రతా దళాలు గాలింపు చర్యల్లో భాగంగా భారీ విజయాన్ని సాధించాయి,పుష్పల్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన ఒక రహస్య స్థావరాన్ని భద్రతా బలగాలు విజయవంతంగా గుర్తించి ధ్వంసం చేశాయి. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టులు భూగర్భంలో దాచిపెట్టిన భారీ ఆయుధాలు మరియు పేలుడు పదార్థాల డంప్‌ను సైనికులు స్వాధీనం చేసుకున్నారు, రాష్ట్రంలో మావోయిజం ప్రభావం తగ్గిపోతున్నప్పటికీ మావోయిస్టులు గతంలో దాచిపెట్టిన ఆయుధాలను వెలికితీసేందుకు భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్లను ముమ్మరం చేశాయి, ఇందులో భాగంగానే ఆదివారం పుష్పల్ అడవుల్లో ఈ సోదాలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పిస్టళ్లు, సుమారు ఆరు వాకీ-టాకీలు, బాంబుల తయారీకి ఉపయోగించే వైర్లు మరియు భారీ పరిమాణంలో గన్‌పౌడర్‌ను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి , బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (బీడీఎస్) సహాయంతో ఆ పేలుడు పదార్థాలన్నింటినీ డంప్ నుండి సురక్షితంగా తొలగించారు, ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు త్వరలో అధికారికంగా విడుదల చేయనున్నారు,ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించుకుని సైనికులందరూ సురక్షితంగా తమ శిబిరానికి తిరిగి చేరుకున్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం

## - 800 మందికి కంటి పరీక్షలు
## - 180 మందికి శస్త్రచికిత్సల గుర్తింపు



**కల్లూరు, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర)** శ్రీ షిరిడీ సాయి రామ ధ్యాన మందిరం, కల్లూరు--పెనుబల్లి వారి ఆధ్వర్యంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఆదివారం కల్లూరు పి ఎం ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. శిబిరంలో సుమారు 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 180 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.నేత్ర వైద్య నిపుణులు కె.హరిబాబు,ఆఫ్రిద్ తదితరులు కంటి పరీక్షలు నిర్వహించి, రోగులకు వైద్య సలహాలు అందించారు.శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించిన 180 మందికి ఈనెల20, 23,27 తారీకుల్లో కాకినాడలో శస్త్రచికిత్సలు జరుగుతాయని నిర్వాహకులు వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలోకార్యదర్శి కొప్పురపు బలరామ్, పి.ఆర్. ఓ మోటూరి శివప్రసాద్, సత్యనారాయణ,నిర్వాహకులు జన్నారెడ్డి నరసింహారెడ్డి, , ట్రెజరర్ బాలాజీ,సీబీటీయూ నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు,రాచమల్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కే. సిరాజుద్దీన్, శ్రీనివాసరావు, రాజు,యాస శ్రీకాంత్,జిల్లెల్ల కృష్ణారెడ్డి,పీఎం ఎస్ హై స్కూల్ వీర రాఘవయ్య,విద్యార్థులు పాలంటీర్లుగా సత్తుపల్లి కాకతీయ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, కల్లూరు మండల పదిమంది టీచర్లు రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులుగా,కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

# శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు



**పాల్వంచ ప్రతినిధి సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర)** పట్టణ పరిధిలోని గాంధీ నగర్ 5వ వార్డు 44వ డివిజన్లో 1951 వ సంవత్సరంలో పెద్ద పాలు చెట్టు కింద వెంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం నెల రోజులు పాటు జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా శ్రావణమాసం నేటికి 23వ రోజు నాలుగవ ఆదివారం సందర్భంగా పూజలను అత్యంత ఘనంగా నిర్వహించారు అమ్మవారికి ప్రతి ఇంటి నుండి బియ్యం పప్పు బెల్లం పసుపు కుంకుమ తదితరాలను సేకరించి ఒక మట్టికుండలో ప్రత్యేకంగా వండి ఉమ్మడి బోనంగా తయారుచేస్తారు ఇలా తయారు చేసిన బోనాన్ని సాక్షాత్తు అమ్మవారు రూపంగా భావించి మహిళలు ఆ బోనాలను తలమీద ఎత్తుకొని నేల తాళాలు తో డప్పు వాయిద్యాలతో పూనకాలతో మేకపోతులతో పురవీధులు మీదుగా తిరిగి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు పొంగలి బోనాలను శ్రీ ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించారు తదుపరి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి తమరి ముక్కులను చెల్లించుకొని పిల్ల పాపలు పాడిపంటలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు ఆలయ పూజారి గద్దం భాస్కర్ దాస్ కేసు పాక వెంకటేశ్వర్లు లాయర్ కృష్ణ గారి దంపతులు సిహెచ్ చంద్రశేఖర కోయిల శివ గారి దంపతులు డి ఇందిర దోసలకూరి శివరామకృష్ణ డి రాము జి విజయలక్ష్మి నరిగె మధు ఎం రమాదేవి డి నాగమణి తదితరులు పాల్గొన్నారు

# చర్ల సంతలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



**చర్ల సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు చర్ల మండలంలో కొనసాగుతున్నాయి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి 8వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు వెల్లడించాయి. ఇందులో భాగంగా ఐదవ రోజు చర్ల మండల కేంద్రంలోని సంతలో ప్రజలకు కాంగ్రెస్ బాకీ పడ్డా కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దగాకోరు పరిపాలనలో ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు. సంతలో కార్డులు పంపిణీ చేస్తున్న సమయంలో ప్రజలందరూ స్పందిస్తూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని, దీన్ని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమవుతోందని ఆయన పేర్కొన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు గ్యారంటీలు, ఇతర హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ప్రజల తరఫున నిరంతరం పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, యడ్ల రామదాసు, యూత్ నాయకులు అంబోజి సతీష్, మెంతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల భవితకు దాతల చేయూత

- ఉత్తమ ప్రవర్తనతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- ప్రముఖ వ్యాపారి ఎడారి గణపతి



**చర్ల, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):** చదువుకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారి ఎడారి గణపతి పిలుపునిచ్చారు, తన కుమార్తె దివంగత ఎడారి వెంకట కావ్య జ్ఞాపకార్థం ఆయన చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయానికి 75 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేయడంతో పాటు, విద్యార్థులకు ఒకపూట రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. కొమరం భీం నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడారి గణపతి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం వనవాసి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు, పేద విద్యార్థుల చదువుల్లో తనకు కూడా ఒక చిన్న భాగస్వామ్యం లభించడం ఎంతో ఆనందాన్నిస్తోందని తెలిపారు, విద్యార్థులు క్రమశిక్షణ, ఉత్తమ ప్రవర్తనతో ఉన్నత స్థాయికి ఎదిగి సంస్థకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు, తనలాంటి మరికొంతమంది దాతలు కూడా ముందుకు వచ్చి విద్యార్థుల చదువులకు సహాయం చేయాలని కోరారు. కార్ కార్యక్రమంలో వనవాసి ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా మారుమూల గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు మంచి సంస్కృతి, సంప్రదాయాలను నేర్పుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు, విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడారి లక్ష్మణ్ రావు, వనవాసి జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, కొమరం భీం విద్యార్థి నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్, సహ నిలయ ప్రముఖ్ ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర) :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఖమ్మం జడ్పీ అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టి హమారా ప్రసాద్ చిత్రపటం దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలు సంఘాల నేతలు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల కోసం తన జ్ఞానాన్ని జీవితాన్ని ధారపోసిన త్యాగమూర్తి అంబేద్కర్ పై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమారా ప్రసాద్ ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు అంబేద్కర్ ను దూషించడం ద్వారా కోట్లాది ప్రజల మనోభావాలను గాయపరిచారని ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐకి ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ సీనియర్ నేత గుంతేటి వీరభద్రం హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్ మామిడాల వెంకటేశ్వర్లు బానోత్ బస్కినాయక్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ బానోత్ బద్రు నాయక్ మద్దెల నటరాజ్ జట్టి రాంబాబు కుక్కల రాములు జాషువా బి మోహన్ రావు అరికట్ల పుల్లయ్య ఆంటోనీ తప్పెట భాస్కర్ మహిళా నేతలు ముల్లంగి పద్మ బిందె రమేష్ రోజా కరాటే వేణు కుమ్మరి వీరబాబు చింతల రవి చింతపల్లి వెంకన్న గండమాల అంజి ఎర్ర గంగాధర్ సిహెచ్ బాబు పేరం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆదిదేవుడు గణేషుని ఆశీస్సులతో సకలజనావళికి శ్రీరామరక్ష

- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి
- పాతపాల్వంచలో జరిగిన గణేషుని కర్రపూజల్లో పాల్గొన్న విమలాదేవి



పాల్వంచ ప్రతినిధి సెప్టెంబర్ **6(విజన్ ఆంధ్ర)**ఆదిదేవుడు గణేషుని ఆశీస్సులే సకలజనావళికి శ్రీరామరక్ష అని కొత్తగూడెం కార్పొరేషన్, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిఅన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ మండపాల నిర్మాణానికి జరిగే కర్రపూజల్లో ఆమె పాల్గొన్నారు. ఆదివారం పాత పాల్వంచలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద, పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, గౌండ్ల బజార్ లో, సాయినగర్లిలలో జరిగిన పూజల్లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిపాల్గొని మాట్లాడుతూ ప్రజలు తాము చేపట్టే పనులకు ఎలాంటి విఘ్నం కలగకుండా గణేషుని పూజిస్తారన్నారు. నిత్యం గణపతిని పూజిస్తే అన్ని శుభాలే జరుగుతాయని అన్నారు. గణపతి పూజలను నియమనిష్ఠలతో పూజించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో లిమాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, గణేష్ నవరాత్రి మహోత్సవ నిర్వాహకులు, మహిళలు, భక్తులులిపాల్గొన్నారు.

# నేడు సింగరేణి మండలంలో బానోత్ మనీషాలక్ష్మి పర్యటన



**కారేపల్లి, సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర)** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె,వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి సోమవారం సింగరేణి మండలంలో పర్యటిస్తారని సింగరేణి మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్ తెలిపారు. కారేపల్లి లో ఆదివారం ఆయన మాట్లాడుతూ శాంతినగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథి గా బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని,బిఆర్ఎస్పార్టీ నాయకులు,కార్యకర్తలు, మదన్ లాల్ గారి అభిమానులు,అందరూ రేపు హాజరై,మనీషా లక్ష్మి పర్యటనను విజయవంతం చేయాలని జగన్ కోరారు.

# శిరీష హంతకులను శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ



**కారేపల్లి,సెప్టెంబర్6 (విజన్ ఆంధ్ర)** ఆదివాసి బిడ్డ శిరీషను అత్యాచారం చేసి, హత్య చేసిన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని కోరుతూ సింగరేణి మండలం శ్రీ వెంకట సాయి నగర్ నుంచి ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆదివాసులు జోగ రామారావు,ఈసం భాస్కర్, సమ్మయ్య,శంకర్,వెంకన్న ,ప్రవీణ్,రవి సునీల్, కృష్ణకాంత్, మహిళలు రమాదేవి, లక్ష్మి,ఈశ్వరి, అన్నపూర్ణ, రమణ,అనూష,మమత,మొదలైన వారు పాల్గొన్నారు.

# అరెస్టులతో తెలంగాణ విమోచన స్ఫూర్తిని ఆపలేరు

## - షాద్నగర్ నియోజకవర్గ బిజెపి తాలూకా ధర్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్



**కేశంపేట, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర):** అరెస్టులు, నిర్బంధాలతో తెలంగాణ విమోచన స్ఫూర్తిని అణచివేయడం ఎవరి వల్ల కాదని బిజెపి తాలూకా ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నరసింహ యాదవ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి నాయకులు కార్యకర్తలను అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్మిక వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు చరిత్రను మరుగునపరిచే ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులు ఎన్ని చేసినా తెలంగాణ విమోచన స్ఫూర్తిని అడ్డుకోలేరు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు బిజెపి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుంది అని పశువుల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు.

# ఇందిరా పార్క్ మహా ధర్నాకు షాబాద్ కాంగ్రెస్ నాయకులు

## - గుడుపల్లి పెంటారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తల హాజరు



**షాబాద్, సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నాకు షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం షాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు నాయకులు, కార్యకర్తలు చేరుకుని, అనంతరం ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ రాజీనామా డిమాండ్‌ను బలంగా వినిపిస్తూ నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్నగర్ ఏఎంసి చైర్మన్ సురేందర్ రెడ్డి, షాబాద్ సర్పంచ్ అశోక్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, లింగేష్, శేఖర్ రెడ్డి, తాళ్లపల్లి సర్పంచ్ మాణిక్యం, ఎర్రవల్లి సర్పంచ్ నర్సింలు, పోతుగల్ సర్పంచ్ నర్సింలు, ఎల్గొండగూడ సర్పంచ్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ భార్గవ్ రామ్, దయాకర్ చారి, యువజన నాయకులు బాలకృష్ణా రెడ్డి, హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఎంసీ కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గుడుపల్లి పెంటారెడ్డి మాట్లాడుతూ...పార్టీ పిలుపు మేరకు ఇందిరా పార్క్ మహా ధర్నాకు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.

# మలగల్ల సతీష్ కుటుంబానికి వివేకానంద పొదుపు సంఘం చేయూత

## - రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందజేత



**షాబాద్,సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర):** ఇటీవల షాబాద్‌లో మృతి చెందిన మలగల్ల సతీష్ కుటుంబానికి షాబాద్ వివేకానంద పొదుపు సంఘం అండగా నిలిచింది. మృతుడు సంఘ సభ్యుడు కావడంతో సంఘం తరఫున బీమా సొమ్ము రూ.1,20,000లను ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, సభ్యుల కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలవడమే సంఘం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సతీష్ కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దర్పల్లి రవీందర్ గౌడ్‌తో పాటు పాలకమండలి సభ్యులు గౌరీశ్వర్, రజనీకాంత్, మల్లికార్జున్, గౌతమ్, జగదీష్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గడగడ్డలు ఎంతో రుచి





**చర్ల సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర):** మాది చర్ల మండలం బోధనెల్లి గ్రామం ,ఈ గడ గడ్డలు ఎంతో రుచిగా ఉంటాయి, ప్రతి సంవత్సరం ఈ మొక్క నుంచి మేము గడ గడ్డ సేకరించి ఆహార పదార్థ స్వీకరిస్తు ంటాము, మా తరతరాల నుంచి ఈ గడ గడ్డను ఆహారంగా తీసుకోవడం మాకు అలవాటుగా వస్తుంది, దీనివల్ల మేము ఆరోగ్యంగా ఉంటున్నామని మేము భావిస్తాము.



**- గిరిజన ఆదివాసి మహిళ ,కల్లూరి బాపనమ్మ**

# అడపా కుటుంబంలో పంచెకట్టు వేడుకల సందడి

## - జైదీప్ ఆబిదీప్‌లకు ప్రముఖుల ఆశీస్సులు



**చింతకాని సెప్టెంబర్ 6 విజన్ ఆంధ్ర.** నాగులవంచ గ్రామానికి చెందిన అడపా రఘురామ్ శృతి దంపతుల కుమారులు జైదీప్ ఆబిదీప్‌ల పంచెకట్టు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు పలువురు ప్రముఖులు బంధుమిత్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వేడుకలు సందడిగా సాగాయి కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య అంబటి రాజేష్ ఐనాల నాగేశ్వరరావు తన్నీరు వెంకటేశ్వర్లు తోటకూరి నాగేశ్వరరావు పువ్వల రాంబాబు జొన్నలగడ్డ మన్మధరావు ఐనాల సంజీవ్ వంకాయలపాటి శ్రీకాంత్ అంబటి కోటేశ్వరరావు తోటకూరి సాయి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు

## - జర్నలిస్ట్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎండి అబ్దుల్ ఘని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 6 బూర్గంపహాడ్ (విజన్ ఆంధ్ర).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలంలో ఉన్నటువంటి జర్నలిస్ట్ క్లబ్ ఆఫ్ బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 171/2024) ప్రజా సమస్యలపై ప్రతినిత్యం కళం యోధుడిగా ఉంటూ ప్రజా సమస్యల్ని ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ నిత్యం అక్షర అన్వేషిగా అనునిత్యం అనేక సవాళ్లు ఎదుర్కొంటూ వాటర్ సేకరించి ప్రజల ముందు ఉంచుతూ ప్రజల్లో మమేకమై ప్రజా జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న కలం యోధుడు.. ఈరోజు జనరల్ డే సందర్భంగా ప్రతి జర్నలిస్టుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ బూర్గంపహాడ్ క్లబ్ లో జర్నలిస్ట్ డే ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా క్లబ్బు సభ్యులకు మహమ్మద్ అబ్దుల్ ఘని స్వీట్లు నిత్యవసర సరుకులు ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. జర్నలిస్టు డే సందర్భంగా క్లబ్బు సభ్యులందరూ కలిసి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . క్లబ్ అధ్యక్షునిగా మహమ్మద్ అబ్దుల్ ఘని, కార్యదర్శిగా మేకల జ్యోతి, ఉపాధ్యక్షునిగా కూరపాటి దాసు ,సహాయ కార్యదర్శులుగా మహ్మద్ షౌకత్ అలీ, సూర్యనారాయణ.. ట్రెజరీగా జహూర్ పాష, లను ఏకగ్రీవంగా క్లబ్ సభ్యులందరికీ కలిసి ఎన్నుకోవడం జరిగింది . క్లబ్ సభ్యునిగా ఎన్నికైన మహమ్మద్ అబ్దుల్ ఘని మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం కలం యోధునిగా పనిచేస్తానని క్లబ్ సభ్యులకు సాహ సహకారాలు అందిస్తూ క్లబ్ సభ్యులతో కలిసి వార్త సేకరణలో ముందు ఉంటాను అని అలాగే ప్రతినిత్యం ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉంటాను. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో వార్త సేకరణలో ముందుండి, జర్నలిస్టు విలువలను కాపాడుతూ ప్రజల ప్రజలకు అనుకూలంగా ఉంటూ నిత్యం వారి సమస్యలపై పోరాతం అన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ లో కి రాజా ప్రభాకర్



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం కి చెందిన కొడంగల్ నియోజకవర్గం బిజెపి నాయకుడు రాజా ప్రభాకర్ ఆయన అనుచరులు తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేరడం జరిగింది, ఈ సందర్భంగా కవిత కండువా కప్పి పార్టీ లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో నారాయణ పేట్ తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్, జిల్లా యువత అధ్యక్షులు మనోజ్ కుమార్ గౌడ్ కొత్త పల్లి పార్టీ అధ్యక్షులు శివ శంకర్, మద్దూర్ మండలం పార్టీ అధ్యక్షులు మరికంటి రవి కుమార్, ఖాజీ పూర్ వెంకటప్ప, పల్లె బండ నర్సిములు, కమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కవిత పార్టీ విస్తరణ కు కృషి చెయ్యాలి అని కోరారు

# కాంగ్రెస్ పాలనపై చీపురెత్తిన మహిళలు..

- తాండూర్‌లో పల్లెల విధ్వంసం..
- పట్టణంలో పడకేసిన పాలనపై నిరసన..
- పైలెట్ రోహిత్‌రెడ్డితో కలిసి రోడ్డెక్కిన మహిళలు.



**తాండూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** ఓట్లేసి గెలిపించాం.. కానీ మా గోడు వినేవారు లేరు.. కనీసం నీళ్లు కూడా రావడం లేదు.. ఇక ఈ పాలన మాకొద్దు అంటూ తాండూర్ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెల విధ్వంసం.. పడకేసిన పాలనకు నిరసనగా తాండూర్ పట్టణంలోని బసవన్న కట్ట వద్ద మహిళలు, కౌన్సిలర్లతో కలిసి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేస్తూ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలు పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాండూర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు వాపోయారు. మా ఇండ్లకు సరిగ్గా నీళ్లు రావడం లేదు. తాండూర్‌కు రావాల్సిన నీళ్లను అన్యాయంగా కొడంగల్‌కు తరలిస్తున్నారంటూ వారు ఆరోపించారు. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించినందుకు ఇప్పుడు బాధపడుతున్నామని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో చేస్తారని నమ్మి ఓటేశాం.. కానీ మా సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. ఓటేసి తప్పు చేశామనే బాధ ఇప్పుడు కలుగుతోంది అంటూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తమ సమస్యలను తెలుసుకునేందుకు కనీసం ఒక్కసారి కూడా తమ వద్దకు రాలేదని మహిళలు ఆరోపించారు. ఎన్నికలప్పుడు ఓట్లు అడిగేందుకు వచ్చారు.. గెలిచిన తర్వాత మా కాలనీలు, మా సమస్యలు పట్టించుకోలేదు. అనవసరంగా ఓటేసి తప్పు చేశాం అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైలెట్ రోహిత్‌రెడ్డితో కలిసి నిరసనలో పాల్గొన్న మహిళలు.. వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నను గెలిపించుకొని మా తాండూర్‌ను బాగు చేసుకుంటాం అంటూ మహిళలు స్పష్టం చేశారు. తాండూర్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతానని పైలెట్ రోహిత్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. మహిళలు చీపుర్లు చేతబట్టి రోడ్లపైకి రావడం, పాలనపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ రాజీనామా చేయాల్సిందే..!

- మహాధర్నాలో డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్





**తాండూరు సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ, వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా జీతభత్యాలు పొందుతూ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతలను నిర్వర్తించకుండా, అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా ఉన్న కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మబోరని అన్నారు. ఈ మహాధర్నాలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు హనుమంతు రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున మహాధర్నాలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

# కుంట్లూర్ శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామికమరాతిదేవి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

## - కుంట్లూర్ గ్రామ కురుమసంఘం పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 06:** కుంట్లూర్ గ్రామ శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి శ్రీశ్రీశ్రీ కమరాతిదేవి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఎంఎంసీ నాగోల్ సర్కిల్ కుంట్లూర్ గ్రామ కురుమసంఘం పెద్దల సమక్షంలో దేవాలయంలో నూతన లింగాల (దేవుడి విగ్రహాల) ప్రతిష్టాపన మహోత్సవం అనంతరం గ్రామ కురుమ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంట్లూర్ గ్రామ కురుమ సంఘం పెద్దకురుమ దడిగ కొమురయ్య కురుమ, శేలోజీ కంకల సత్తయ్యకురుమ, అధ్యక్షులుగా నీళ్ల జంగయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా పల్లె మల్లేశం కురుమ, కోశాధికారిగా కోడూరి అశోక్ కురుమ, ఉపాధ్యక్షులుగా రావుల నరసింహ కురుమ, అచ్చిన శీను కురుమ తదితర కురుమ పెద్దలు, కురుమ కులస్తులు స్వామివారి, అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్దలు మాట్లాడుతూ.. కురుమ కులస్తులు ఐక్యంగా ముందుకు సాగడంతో పాటు సమిష్టి కృషితో చేసే కురుమ సంఘం అభివృద్ధికి బీజం పడుతుందని వారు పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన ఆదివారం రోజున కుంట్లూరు గ్రామంలోని కురుమ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి కమరాతిదేవి దేవాలయంలో బోనాల పండుగను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పండుగలో ప్రతి కురుమ కులస్తుడు ఇంటి నుంచి ఒక్కో బోనం తీయాలని కురుమ పెద్దలు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుత్తి రమేష్ కురుమ, బండ శంకరయ్య కురుమ, కార్యదర్శులు నర్రి శ్రీశైలం కురుమ, కొత్తకుర్మ మల్లేష్ కురుమ, కొండే ప్రదీప్ కురుమ, బర్ల లింగస్వామి కురుమ, సహాయ కార్యదర్శులు పాలంచి రాజు కురుమ, మీస బాలరాజు కురుమ, మంగ కృష్ణ కురుమ, మంగ నరసింహ కురుమ, గౌరవ సలహాదారుగా కప్పే రమేష్ కురుమ, అదే మల్లేష్ కురుమ, జమ్ము వీరభద్రం కురుమ, కమిటీ సభ్యులు జమ్ము యాదయ్య కురుమ, అరిగే లింగస్వామి కురుమ, ఒగ్గు అయోధ్య కురుమ, కుండే బిక్షపతి కురుమ, నర్రి శ్రీశైలం కురుమ, కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



**రంగారెడ్డి/అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర):** అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫెజ్ 3 భూ పోరాట కేంద్ర పేదల సముదాయం నారాయణ సేవా ట్రస్టు, మిషన్ ఛాయా సంస్థల ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ సేవ ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు తమకున్న దాంట్లో నుంచి నిరుపేదలకు మానవత దృక్పథంతో సహాయం చేయాలనే ఆలోచనతో మా సంస్థను ఏర్పాటు చేసి అనేక ప్రాంతాల్లో అనేకమందికి మాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ భూ పోరాట కేంద్రంలో పేదలకు సహాయం చేయడంతో మాకు చాలా సంతృప్తి కలిగిందని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి చదువుకునే పిల్లలకి సహకారం అందించడానికి కూడా మా వంతుగా భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ.... నారాయణ సేవ ట్రస్టు, మిషన్ ఛాయా సంస్థల వారు పేద పిల్లలకి దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని వారికి మా పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఇంకా అనేకమంది నిరుపేద ప్రజలకి సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, నారాయణ సేవ ట్రస్ట్ సభ్యులు ముకేశ్, జి,సునీత, శారదా, మహేశ్వరి, సిపిఐ నాయకులు దుపం నిరంజన్, సిపిఐ పార్టీ ప్రజా సంఘాల నాయకులు శోభన్, వీరేష్, అలివేలు, వెంకట్ నాయక్,కావేరి తదితరులు పాల్గొన్నారు.

# సంకేపల్లిగూడలో ఘనంగా మల్లన్న బోనాలు

## - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య
## - మల్లన్న కళ్యాణం సందర్భంగా ప్రత్యేక పూజలు - భక్తుల సందడి

**షాబాద్, సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర)** షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామంలో మల్లన్న బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లావణ్య చెన్నయ్య



ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,మద్దూరు మల్లేష్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో మల్లన్న బోనాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# ఫ్రీ బస్సుతో ఆటోవాలాల బతుకులు ఆగమ్యగోచరం

## - ప్రభుత్వ వైఖరితో ఆటోవాలాల ఉపాధికి గండి
## - తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
## - తాండూర్‌లో 200 మంది ఆటో డ్రైవర్లతో భారీ ర్యాలీ
## - ఆటో నడిపి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**తాండూర్, సెప్టెంబర్ 6 (విజన్ ఆంధ్ర)** ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ తాండూర్ పట్టణంలో ఆటోల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ర్యాలీలో పాల్గొని స్వయంగా ఆటో నడిపారు. ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీగా సాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత బస్సు పథకం అమలుతో ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతిని వారి బతుకులు



ఆగమ్యగోచరంగా మారాయని అన్నారు. రోజుకు రూ.300 మాత్రమే ఆదాయం వస్తే ఆ డబ్బుతో కుటుంబాన్ని ఎలా పోషించాలి? పిల్లలను ఎలా చదివించాలి? ఆటో కిస్తీలు, ఇంటి ఖర్చులు ఎలా నెట్టుకురావాలని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు లైఫ్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఉచిత బస్సు పథకం వల్ల ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించడం తగ్గిపోయిందని, దీంతో రోజువారీ ఆదాయం పడిపోయి ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఆటోవాలాలు కష్టపడి బతికే వాళ్ళు.. వారి ఉపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.తాండూర్‌లో ఆటో డ్రైవర్లను పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, కష్టపడి జీవించే వారిని అనవసరంగా వేధించకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు వస్తే ముందు మా బాకీ తీర్చండి.. ఆ తర్వాతే ఓట్లు అడగండి అని నిలదీయాలని పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. మాయమాటలతో తెలంగాణ ప్రజలను, తాండూర్ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్పాలని అన్నారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, తాను తాండూర్ ఎమ్మెల్యేగా ప్రజలకు అండగా నిలుస్తానని పైలెట్ రోహిత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆటో డ్రైవర్లతో పాటు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడతానని తెలిపారు.



# మీర్‌పేట్ ప్రాంతంలో విషాదం

## - విద్యుత్ షాక్‌తో లైన్‌మన్ కె కృష్ణకాంత్ మృతి



**ఎల్బీనగర్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర):** మీర్‌పేట్ పరిధిలో విద్యుత్ ప్రమాదం ఆదివారం ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఓ లైన్మెన్ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి విశ్వసనీయ వర్గాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఓ ఇంటికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు సమాచారం అందుకున్న కె. కృష్ణకాంత్ (40) అనే విద్యుత్ ఆర్టిసన్ (లైన్‌మన్) సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన కృష్ణకాంత్ మీర్‌పేట్ లెనిన్‌నగర్ సబ్‌స్టేషన్‌కు అనుబంధంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద విద్యుత్ మీటర్‌ను పరిశీలించిన అనంతరం సరఫరాను పునరుద్ధరించేందుకు ప్రయత్నించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి విద్యుత్ స్తంభం ఎక్కి లోపాన్ని సరిచేసే క్రమంలో లైన్‌లో విద్యుత్ సరఫరా కొనసాగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో మెయిన్ విద్యుత్ వైర్‌ను తాకడంతో కృష్ణకాంత్‌కు తీవ్ర విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో ఆయన విద్యుత్ స్తంభం నుంచి కిందపడిపోయారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మృతుడి బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేసినప్పటికీ లైన్‌లో కరెంట్ ఎలా కొనసాగిందనే అంశంపై అధికారులు విచారణ చేపడుతామన్నారు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బ్యాడ్మింటన్ లో నేషనల్స్ కు ఎంపికైన గంప శ్రీనిక





**ఎల్బీనగర్/సరూర్ నగర్ సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర):** మహేశ్వరం నియోజకవర్గ ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీకి చెందిన గంప శ్రీనిక తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో సత్తాచాటి వచ్చేనెల ఛత్తీస్గఢ్ లో జరిగే నేషనల్స్ కు అర్హత సాధించింది. హైదరాబాద్ మహానగరంలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరిగిన అండర్-11 బాలికల విభాగంలో డబుల్స్‌లో ప్రథమ స్థానం (బంగారు పతకం) సాధించడంతో పాటు, సింగిల్స్‌లో ద్వితీయ స్థానం (వెండి పతకం) సాధించి అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ విజయంతో జాతీయ స్థాయిలో తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. హర్ష స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కోచ్ వికాస్ హర్ష అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం, కృషి శ్రీనిక గంప విజయానికి ఎంతో కీలకంగా నిలిచాయి. జాతీయ స్థాయిలోనూ శ్రీనిక గంప విజయాలు సాధించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో పల్లెల విధ్వంసం

- బీఆర్ఎస్ ఆయంలోనే పల్లె ప్రగతితో అభివృద్ధి
- 420 దొంగ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి
- కేసిఆర్ పథకాలకు తుంగలోకి తొక్కిన కాంగ్రెస్ సర్కార్
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కాంగ్రెస్ వేయి రోజుల నిర్వీర్య పాలనపై నందిగామలో బీఆర్ఎస్ నిరసన
- ఆరు గ్యారంటీల నిర్వీర్యంపై బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుద్ధ్యంపై ప్రజల్లో చైతన్యం
- వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు



**నందిగామ:సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్);-** కాంగ్రెస్ వేయి రోజుల ప్రజాపాలనలో పల్లెలు విధ్వంసం అయ్యాయని,420 దొంగ హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కి,కేసిఆర్ పథకాలకు కాంగ్రెస్ పార్టీ తుంగలోకి తొక్కిందని,బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలన ఆయంలోనే పల్లె ప్రగతితో అభివృద్ధి చెందిందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేయి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజల ముందుంచేందుకు తోసుకువెళ్లేందుకు బీఆర్ఎస్ చేపట్టిన'కాంగ్రెస్ బాకీ కార్డుల'పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇంటింటికీ తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పాలనపై,వారి వైఫల్యాలపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం కేవలం నిరసనకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేసి,ఆ హామీల్లో ఏవి అమలయ్యాయి, ఏవి ఇంకా బాకీ ఉన్నాయి అనే విషయాలను ప్రజలకు వివరించడమే ప్రధాన ఉద్దేశం అని అంజయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన ఆయన కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని,చెత్త సేకరణ,డ్రైనేజీ,పరిసరాల పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన'పల్లె ప్రగతి'కార్యక్రమంతో గ్రామాల రూపురేఖలను మార్చి,పారిశుద్ధ్యం,హరితహారం, మౌలిక వసతులు,గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు.ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా,పచ్చదనంతో, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం నిరంతరం పనిచేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల తరఫున ప్రశ్నించడమే 'కాంగ్రెస్ బాకీ కార్డుల' కార్యక్రమం లక్ష్యమని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.పల్లెల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో నెలకొన్న దుస్థితికి మధ్య ఉన్న తేడాను ప్రజలకు వివరిస్తూ హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ జిలెల్ల వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్ ముదిరాజ్,చేగూర్ మాజీ పిఏసీఎస్ చైర్మన్ మామిళ్ళ విఠల్ ముదిరాజ్, షాద్ నగర్ మాజీ ఏఎంసి చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,కొమ్ము వెంకటయ్య, వార్డుసభ్యులు దార సురేష్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి,మెక్కొండ కుమార్ గౌడ్,అగ్గి మహేష్ గౌడ్,తుప్పుడు నర్సింహ, సి.రాంబాబు,ప్రశాంత్ రెడ్డి,మొడ్సు శ్రీనివాస్, మొడ్సు నర్సింహ,వంపు రాజు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దవీడులో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**షాబాద్,సెప్టెంబర్ 06(విజన్ ఆంధ్ర):** పెద్దవీడు గ్రామ పంచాయతీ పరిధిలో చక్కటి శిరీష--సుధాకర్ రెడ్డి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చక్కటి రాజ సులోచన ఇళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి, శివా రెడ్డి,వార్డు సభ్యులు సంధ్యారెడ్డి, బొప్పి ప్రవీణ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారమవుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## శ్రావణమాసం చివరి సోమవారం

**- బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**



**షాబాద్, సెప్టెంబర్ 6(విజన్ ఆంధ్ర):** శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా షాబాద్ మండలం కొమరబండ గ్రామంలోని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ పద్మమ్మ గోపాల్, గ్రామస్తులు, దేవాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య తెలిపారు.ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించడంతో పాటు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమాలకు గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ బుగ్గ రామేశ్వర స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని వారు కోరారు.

## సుందరపుర్ గ్రామంలో మట్టి రోడ్డు ఏర్పాటు

**- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**



**కేశంపేట, సెప్టెంబర్ 06 (విజన్ఆంధ్ర):** మండల పరిధిలోని సుందరపుర్ గ్రామం నుంచి మహాలింగేశ్వర స్వామి ఆలయం వరకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఐదు లక్షల సొంత నిధులతో మట్టి రోడ్డు ఏర్పాటు చేశారు. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులు గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. మట్టి రోడ్డు ఏర్పాటు చేయడం పట్ల సుందరపురు గ్రామ ప్రజలు సంతోషంగా వ్యక్తం చేశారు ఆలయానికి రహదారి సౌకర్యం కల్పించడం ఎంతో భక్తులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ప్రేమ ప్రజల అవసరాలను గుర్తించి రహదారి ఏర్పాటు చేయడం వల్ల నిర్వాహకులు సహకరించిన వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సోలిపేట గ్రామంలో విఠలేశ్వర స్వామి జాతర, కృష్ణాష్టమి వేడుకలు



**షాబాద్, సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర):** మండలంలోని సోలిపేట గ్రామంలో విఠలేశ్వర స్వామి జాతర,శ్రీ కృష్ణాష్టమి ని పురస్కరించుకొని గ్రామస్థులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఠలేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నారు.ఈ వేడుక సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు సహకరించారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి

**- జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్,సెప్టెంబర్ 06 (విజన్ ఆంధ్ర)** షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "గాయత్రీ కిరణం & జనరల్ స్టోర్" ను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, సర్పంచ్ శాంతమ్మ యాదయ్య,నాయకులు పాల్గొన్నారు.